సాక్షి విశాఖపట్నం

ఆదివారం । 15 । అక్టోబర్ । 2023



యూనిటీ మాల్‌పై సమీక్ష

యూనిటీ మాల్ నిర్మాణానికి విశాఖ నగరాన్ని ఎంపిక చేసినందుకు గర్వంగా ఉందని కలెక్టర్ మల్లికార్జున అన్నారు. 10లో



అరుదైన శస్త్ర చికిత్స

10లో

నౌకాదళానికి చెందిన ఆస్పత్రి ఐఎన్‌హెచ్ఎస్ కల్యాణిలో అరుదైన శస్త్ర చికిత్సని వైద్య బృందం విజయవంతంగా నిర్వహించింది.



ఐఎన్ఎస్ శక్తి సందర్శన

నేవీ డేను పురస్కరించుకుని ఐఎన్ఎస్ శక్తి, ఐఎన్ఎస్ కిల్తాన్ నౌకలను 2,220 మంది విద్యార్థులు సందర్శించారు. 10లో

న్యూస్‌రీల్

ప్రశాంతంగా ఎస్ఐ మెయిన్స్ పరీక్ష



పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న సీపీ రవిశంకర్

దొండపర్తి: ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ ఇన్‌స్పెక్టర్ (సివిల్), రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏపీఎస్‌పీ) అభ్యర్థుల మెయిన్స్ తొలిరోజు రాత పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ పర్యవేక్షణలో విశాఖ రేంజ్ డీఐజీ ఎస్.హరికృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో అభ్యర్థులు పేపర్-1, పేపర్-2 పరీక్షలు శనివారం రాశారు. సీపీ రవిశంకర్ కేంద్రాల్లో పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. డీసీపీ-1 కె.శ్రీనివాసరావు, డీసీపీ-2 కె.ఆనందరెడ్డి, డీసీపీ(క్రైం) జి.నాగన్నలు వారి పరిధిలో ఉన్న పరీక్షా కేంద్రాలను సందర్శించి ప్రశాంతం వాతావరణంలో పరీక్షలు జరిగేలా సిబ్బందికి సూచనలు చేశారు. ఈ పరీక్షలకు ఏడీసీపీ(అడ్మిన్) ఎం.ఆర్.కె.రాజు నోడల్ అధికారిగా వ్యవహరించారు.

జిల్లా ఫెన్సింగ్ జట్ల ఎంపిక



పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

మధురవాడ: ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి ఫెన్సింగ్ జట్ల ఎంపిక శనివారం మిథిలాపుర కాలనీ వద్ద హౌజాట్ స్పోర్ట్స్ ఎరీనాలో జరిగింది. ఇందులో 45 మంది పాల్గొనగా ప్రతిభ చూపినవారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈమేరకు ఎన్నికైన క్రీడాకారుల వివరాలను జిల్లా కార్యదర్శి పదిలం త్రినాథ్ తెలిపారు. అండర్ 23 బాలికల జట్టులో జి.యమున, సీహెచ్.శ్యామల, మృదుల, పూజ, అంజలి ఎంపికయ్యారు. బాలుర జట్టులో నిరంజన్‌కుమార్, వినోద్, జ్యోతిరాజేష్, హర్షవర్ధన్, రోషన్, ప్రేమ్‌కుమార్, హేమంత్, రామకృష్ణ ఎంపికైయ్యారు. వీరందరు కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం



లక్ష చామంతుల పూజలో సిరులతల్లి (ఫైల్)

డాబాగార్డెన్స్: నగరంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. కనక మహాలక్ష్మి దేవస్థానంలో ఈ నెల 15 నుంచి 23 వరకు వివిధ రూపాల్లో అమ్మవారు దర్శనమివ్వనున్నారు. మహోత్సవాల్లో భాగంగా ఈ నెల 15న ఆదిలక్ష్మి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఆ రోజున లక్ష కుంకుమార్చన నిర్వహించనున్నారు. 16న ధనలక్ష్మి అవతారంలోని అమ్మవారికి లక్ష చామంతులతో, 17న ధాన్యలక్ష్మి అమ్మవారికి లడ్డూలతో, 18న ధైర్యలక్ష్మి అమ్మవారికి లక్ష తులసితో, 19న సంతానలక్ష్మి అమ్మవారికి కలువపూలతో, 20న విద్యాలక్ష్మి అమ్మవారికి శ్రీపుష్పయాగం, 21న గజలక్ష్మి అమ్మవారికి లక్ష గాజులతో పూజ నిర్వహించనున్నారు.

22న విజయలక్ష్మిగా, ఆ రోజున శాకంబరిగా అమ్మవారిని అలంకరించనున్నారు. 23న స్వర్ణలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చే అమ్మవారికి 108 బంగారు పుష్పాలతో స్వర్ణ పుష్పార్చన నిర్వహించనున్నారు.



జయజయహే మహిషాసుర మర్దిని

నేత్రపర్వం.. నృత్యరూపకం



మద్దిలపాలెం: శరన్నవరాత్రి ఉత్సవాల వేళ మహిషాసుర మర్దిని నృత్యరూపకం మంత్రముగ్ధులను చేసింది. డాక్టర్ వెంపటి చిన సత్యం జయంతి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో నృత్యవేడుకలు ఘనంగా నిర్వహించారు. నాట్య గురువు డాక్టర్.వెంపటి చిన సత్యం జీవన సాఫల్య పురస్కారంతో తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్మన్ దీపికా రెడ్డిని సత్కరించారు. ఈ సందర్భంగా కూచిపూడి కళాక్షేత్రం గురు హరిరామమూర్తి నృత్యపరికల్పనలో 20 మందితో కూడిన నృత్య బృందం ప్రదర్శించిన మహిషాసుర మర్దిని నృత్యప్రదర్శన, నగరానికి చెందిన డాక్టర్ లలిత్ కుమార్ గుప్తా శిష్య బృందం కూచిపూడి నృత్యప్రదర్శన, సిద్ధాంతర యోగి కళా నిలయం వ్యవస్థాపకుడు ఎస్.వి.సత్యభాను శిష్య బృందంచే నాట్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



దీపికారెడ్డికి వెంపటి చిన సత్యం జీవన సాఫల్య పురస్కారం అందజేస్తున్న అతిథులు



దాండియా ఆటలు ఆడ.. సరదా పాటలు పాడ

డాబాగార్డెన్స్: దేవీ నవరాత్రుల ఉత్సవం మార్వాడీలకు ఒక రోజు ముందుగానే వచ్చేసింది. తేరాపంత్ మహిళా మండల్ నేతృత్వంలో జిల్లా పరిషత్ సమీపాన గల రాజస్థాన్ సాంస్కృతిక్ మండల్ వేదికగా శనివారం రాత్రి దాండియా నిర్వహించారు. తేరాపంత్ మహిళా మండల్ అధ్యక్షురాలునందిత ముషరఫ్, కార్యదర్శి మీతూ కొఠారియమ్ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

విదేశీ పరిజ్ఞానంతో పక్కాగా భూసర్వే



రీ సర్వే మ్యాప్‌ల గురించి అజయ్ టిర్కీ తదితరులకు వివరిస్తున్న జేసీ విశ్వనాథన్

ఆనందపురం : ఆనందపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న శాశ్వత భూహక్కు-భూరక్ష పథకం సర్వే కచ్చితమైన కొలమానంతో జరుగుతోందని కేంద్ర భూ వనరుల మంత్రిత్వ శాఖ అధికారుల బృందం, ఉత్తరాధి రాష్ట్రాల అధికారుల ప్రతినిధుల బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డుల మోడ్రనైజేషన్ కార్యక్రమంలో భాగంగా నగరంలో శుక్రవారం జరిగిన ప్రాంతీయ సదస్సులో పాల్గొన్న కేంద్ర గ్రామీణాభివృద్ధి, భూవనరుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి అజయ్ టిర్కీ, సంయుక్త కార్యదర్శి సోన్మోని బోరా తదితర అధికారుల బృందం శనివారం ఆనందపురం మండలం చందక రెవెన్యూ గ్రామ పరిధిలోని జగ్గరాజుపాలెంలో పర్యటించింది. ముందుగా భూసర్వేకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించారు. ప్రదర్శనలో ఉంచిన పాత రికార్డులు, మ్యాప్‌లతో పాటు రీసర్వే అనంతరం కొత్తగా రూపొందించిన రికార్డులు, మ్యాప్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. వాటి రెండింటి మధ్య ఉన్న స్వల్ప వ్యత్యాసాలను గుర్తించి సర్వే అధికారులను వివరణ కోరారు. భూ రీసర్వేలో పాత, కొత్త భూవిస్తీర్ణాలకు సంబంధించి ఒక శాతం మించి తేడా రాలేదని అధికారుల బృందానికి సర్వే అధికారులు వివరించారు. సర్వే మూలంగా ఎక్కడైనా అభ్యంతరాలు ఉంటే రైతుల వినతి మేరకు మళ్లీ సర్వే నిర్వహించి, సరిచేసి అప్పగించామన్నారు. అనంతరం డ్రోన్ సర్వే విధానాన్ని ప్రత్యక్షంగా పరీక్షించారు. సర్వే కోసం వినియోగించిన పరికరాల వివరాల కోసం ఆరా తీశారు. కొలతల్లో కచ్చితత్వం కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక విదేశీ పరిజ్ఞాన పరికరాలను అందజేసిందని జిల్లా అధికారులు తెలిపారు. సర్వే అనంతరం ప్రతి రైతుకు ఒక చలానా నంబరును కేటాయించామన్నారు. అందులో సర్వే చేసిన రైతుకు చెందిన భూములను నమోదు చేసి జాబితాలను పరిశీలన కోసం బహిరంగంగా సచివాలయాల వద్ద అందుబాటులో ఉంచామన్నారు. అభ్యంతరాలు వస్తే రైతుల సమక్షంలో సరిచేసి పూర్తి స్థాయి రికార్డులను రూపొందించామని తెలిపారు.

రైతులతో ముఖాముఖి: పరిశీలన బృందం రైతులతో ముఖాముఖి నిర్వహించింది. అజయ్ టిర్కీ మాట్లాడుతూ అధికారులు నిజంగానే క్షేత్ర స్థాయికి వచ్చి సర్వే చేశారా? లేదా రికార్డుల్లోనే చూపిస్తున్నారా? అలాగే రీ సర్వేలో భూ విస్తీర్ణాల్లో తేడా వస్తే ఎలాంటి చర్యలు తీసుకున్నారు అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అంతా పారదర్శకంగానే జరిగిందని, అన్ని వివరాలను అధికారులు స్వయంగా తెలియజేసి రీ సర్వేలోని వివరాలతో కొత్త రికార్డులను రూపొందించారని తెలిపారు. దీంతో కేంద్ర బృందం సభ్యులు, దక్షిణాధి రాష్ట్రాల అధికారుల బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ విభాగం కమిషనర్ సిద్ధార్థజైన్, సీసీఎల్ఏ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్, జేసీ కె.ఎస్.విశ్వనాథన్, ఆర్డీవోలు అహ్మద్, భాస్కర్‌రెడ్డి, తహసీల్దారు రామారావు, సర్పంచ్ బంక శ్రీను, వైఎస్సార్ సీపీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, పాలూరి బంగారునాయుడు పాల్గొన్నారు.

ఏళ్లనాటి సమస్యలకు మోక్షం

తాతల దగ్గరి నుంచి భూములు సాగు చేసుకుంటున్నా ఉమ్మడి కుటుంబాల వల్ల భూహక్కులు సమస్యలు తలెత్తాయి. దీంతో సాగు చేసుకోవడం తప్ప హక్కులు మాత్రం సంక్రమించలేదు. జగనన్న శాశ్వత భూహక్కు పథకంలో భాగంగా అధికారులు సర్వే చేసి ఎవరి సాగులో భూములు ఉంటే వారికే హక్కులు కల్పించడంతో వ్యవసాయపరమైన పథకాలకు అర్హులమయ్యాం. చాలా కాలంగా ఉన్న భూ తగాదాలకు పరిష్కారం లభించింది.

– తిమనాన పార్వతి, జగ్గరాజుపాలెం గ్రామం

బస్సు యాత్రను విజయవంతం చేద్దాం



పార్టీ ముఖ్యనాయకులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి

వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి

సాక్షి, విశాఖపట్నం: వైఎస్సార్‌సీపీ నాలుగున్నరేళ్ల పాలనలో అందించిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించడానికి నిర్వహించనున్న సామాజిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఎండాడ లా కాలేజీ సమీపంలో గల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 26వ తేది నుంచి వచ్చే నెల 9వ తేదీ వరకూ ఉత్తరాంధ్ర జిల్లాల్లో తొలి విడత 'సామాజిక బస్సు యాత్ర' ప్రారంభం కానునందన్నారు. ఈ నెల 28న భీమిలిలో, వచ్చే నవంబర్ 6న గాజువాకలో బస్సుయాత్ర సాగనుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, ఎమ్మెల్యేలు తిప్పలనాగిరెడ్డి, వాసుపల్లి గణేష్‌కుమార్, సమన్వయకర్తలు కేకే రాజు, ఆడారి ఆనంద్‌కుమార్, జిల్లా వైఎస్సార్‌సీపీ కమిటీ వైస్‌ప్రెసిడెంట్ దామా సుబ్బారావు, డిప్యూటీ మేయర్లు కె.సతీష్, జియ్యాని శ్రీధర్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, పార్టీ ముఖ్యనేత గొలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన



ఇన్ఫోసిస్‌లో ఏర్పాట్లపై చర్చిస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్



సీఎం పర్యటన ఏర్పాట్లపై కమిషనర్ సాయికాంత్ వర్మతో చర్చిస్తున్న మేయర్ హరివెంకటకుమారి

సాక్షి, విశాఖపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 16న విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో పర్యటించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ శనివారం పరిశీలించారు. విశాఖలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్న ఐటీ సెజ్ హిల్ నంబర్ – 2లోని ఇన్ఫోసిస్ కార్యాలయంలో ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఫార్మాసిటీలో కొత్తగా నిర్మించిన యూజియా స్టెరిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని, లారస్ ల్యాబ్స్‌లో నిర్మించిన అదనపు భవన సముదాయాన్ని, యూనిట్ – 2 ఫార్ములేషన్ బ్లాక్‌ను, ఎల్.ఎస్.పి.ఎల్ యూనిట్ – 2ను పరిశీలించారు. వీటిని సీఎం జగన్ ప్రారంభించనున్నారు.

ఏర్పాట్లు పరిశీలించిన మేయర్

డాబాగార్డెన్స్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం ప్రారంభించనున్న ఐటీ సెజ్‌లోని ఇన్ఫోసిస్ కార్యాలయంలో ఏర్పాట్లను నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ శనివారం పరిశీలించారు. మధురవాడ ఐటీ సెజ్ హిల్ – 3 వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ పరిసరాలు, జీవీఎంసీ బీచ్ క్లీనింగ్ మిషన్ల ప్రారంభానికి సిద్ధం చేస్తున్న ప్రదేశాన్ని పరిశీలించారు.

వారితోపాటు అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, జోన్ – 2 కమిషనర్ కనకమహాలక్ష్మి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్, చీఫ్ సిటీ ప్లానర్ సునీత, పర్యవేక్షక ఇంజినీర్ శ్యాంసన్‌రాజు, కార్యనిర్వాహక ఇంజినీరు శాంతిరాజు, ఇన్ఫోసిస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హెడ్ అముల్ కులకర్ణి, వైఎస్సార్ సీపీ నాయకుడు గొలగాని శ్రీనివాస్ ఉన్నారు.

నేడు విశాఖకు పురపాలక శాఖ మంత్రి రాక

దొండపర్తి: రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆదివారం విశాఖకు వస్తున్నారు. సాయంత్రం 4.10 గంటలకు విమానంలో విశాఖ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. 5 గంటలకు మధురవాడకు వెళ్లి బీచ్ క్లీనింగ్ మెషిన్లను పరిశీలిస్తారు. అనంతరం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు. అనంతరం నోవోటెల్‌లో బస చేస్తారు. 16న విశాఖకు వస్తున్న సీఎం జగన్‌కు స్వాగతం పలికేందుకు ఎయిర్‌పోర్ట్‌కు వెళతారు. 17వ తేదీ ఉదయం 10 గంటలకు వీఎంఆర్‌డీఏ సమావేశ మందిరంలో సంస్థ ప్రాజెక్టులపై అధికారులతో సమీక్షిస్తారు.

వెయ్యి మైళ్ల ప్రయాణం ఒక్క అడుగుతో ప్రారంభం



కోర్సులో ఉత్తీర్ణత పొందినవారితో అతిథులు

బీచ్‌రోడ్డు: వెయ్యి మైళ్ల ప్రయాణం ఒక్క అడుగుతోనే మొదలవుతుందని ఆర్మీ వైఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి శిల్పా కుమార్ అన్నారు. సాయుధ దళాల రీసెటిల్‌మెంట్-ప్రీ రిలీజ్ కార్యక్రమంలో భాగంగా ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో అసిస్టెంట్ క్యాటరింగ్ మేనేజర్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఘన వీడ్కోలు కార్యక్రమాన్ని నగరంలోని ఒక హోటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉత్తీర్ణత పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ గ్రూప్ హెడ్‌క్వార్టర్స్ ఏవో కల్నల్ అమితాబ్ కుమార్, డాక్టర్ ఉజ్వల్ కుమార్, ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపల్ డాక్టర్ రమణ పాల్గొన్నారు.

రేపటి నుంచి నటన, దర్శకత్వంపై వర్క్‌షాప్

డాబాగార్డెన్స్: ఏయూ వేదికగా ప్రముఖ సినీ దర్శకుడు, గీతాకృష్ణ ఇంటర్నేషనల్ ఫిల్మ్ అండ్ ఫ్యాషన్ స్కూల్ చైర్మన్ గీతాకృష్ణ సారథ్యంలో నటన-దర్శకత్వంపై సోమవారం నుంచి వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. ఈమేరకు శనివారం గీతాకృష్ణ ఈ విషయాన్ని వెల్లడించారు. నటన, దర్శకత్వం, స్క్రిప్ట్‌రైటింగ్ తదితర రంగాల్లో యువతను తీర్చిదిద్దేందుకు ఈ వర్క్ షాప్ నిర్వహించనున్నట్టు చెప్పారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నడుస్తున్న ఫిల్మ్ వర్క్‌షాప్ ఆదివారంతో ముగియనుందని, సోమవారం నుంచి విశాఖలో నిర్వహించనున్నట్టు చెప్పారు. అక్కినేని నాగార్జునతో సంకీర్తన, సీనియర్ నరేష్‌తో కోకిల వంటి అనేక చిత్రాలు తాను రూపొందించినట్టు చెప్పారు.

అయ్యో 'పాప'ం!

ఏ కన్నపేగుకు భారమైందో...! ఏ తల్లి ఒడికి దూరమైందో...! 'ఆడ పిల్ల'గా పుట్టడం శాపమైందో...!! ఇంకా బొడ్డు పేగు వేలాడుతునే ఉంది... కన్ను తెరిచిందో లేదో నీటి పాలైంది... చూపరులను కన్నీరు పెట్టించింది.



కెనాల్ నీటిలో పసికందు మృతదేహం

- పుట్టగానే నీటిపాలు
- రైవాడ కెనాల్లో బొడ్డూడని పసికందు మృతదేహం

కె.కోటపాడు: గవరపాలెం గ్రామం గుండా ఉన్న రైవాడ కెనాల్ మార్గంలో నీటిలో పసికందు శవమై తేలియాడుతూ కనిపించింది. శుక్రవారం రాత్రి పొలాలకు వెళ్తున్న రైతులకు కెనాల్ మార్గంలో ఉన్న మొక్కల్లో చిక్కుకున్న పసికందు మృతదేహం కనిపించింది. వారు ఈ సమాచారాన్ని గ్రామంలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీ నిత్యజ్యోతి, ఆశా కార్యకర్త దేవికి తెలిపారు. దీంతో వారు శనివారం తెల్లవారుజామున వచ్చి స్థానికుల సహాయంతో నీటిలో మొక్కల మధ్య చిక్కుకొని ఉన్న పసికందు మృతదేహన్ని బయటకు తీయించారు. ఆ పసికందును ఆడపిల్లగా గుర్తించారు. మృతదేహాన్ని స్థానికుల సహాయంతో ఖననం చేయించారు.

పుట్టిన గంటల వ్యవధిలోనే..

మృతి చెందిన పసికందును నీటిలో పడేశారో... లేదా ఆడపిల్ల అని వదిలించుకోవాలనుకున్నారో కానీ బొడ్డు పేగు కూడా ఉండడంతో పుట్టిన గంటల వ్యవధిలోనే ఎవరో ఈ దారుణానికి ఒడికట్టారని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ఘటన గవరపాలెంతో పాటు పరిసర గ్రామాల్లో కలకలం రేపింది. దేవరాపల్లి మండలం రైవాడ జలాశయం నుంచి కెనాల్ మార్గం విశాఖపట్నం వరకూ ఉంది. నీరు దేవరాపల్లి, వేపాడ మండలాల మీదుగా ప్రవహించడంతో పసికందును నీటిలో ఎక్కడ వేశారోనని స్థానికులు చర్చించుకుంటున్నారు.



యూనిటీ మాల్ నిర్మాణంపై కలెక్టర్ సమీక్ష

సాక్షి, విశాఖపట్నం : దేశంలోని ప్రత్యేకమైన హస్తకళ ఉత్పత్తులు, వన్ డిస్ట్రిక్ట్.. వన్ ప్రొడక్ట్, భౌగోళిక గుర్తింపు (జీఐ ఇండెక్స్) పొందిన ఉత్పత్తులను ప్రోత్సహించడం, విక్రయించడమే లక్ష్యంగా యూనిటీ మాల్ నిర్మాణానికి విశాఖ నగరాన్ని ఎంపిక చేసినందుకు గర్వంగా ఉందని కలెక్టర్ డా.మల్లికార్జున అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తరపున నగరానికి వచ్చిన ఇన్వెస్ట్ ఇండియా ప్రతినిధులు సోనియా దుహానా, ఆకాంక్షతో కలెక్టర్ తన చాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డా.మల్లికార్జున బీచ్‌రోడ్డులో యూనిటీ మాల్‌కు కేటాయించిన స్థలానికి సంబంధించిన వివరాల్ని కేంద్ర బృందానికి వివరించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు మంజూరు కాగానే టెండర్లు ఖరారు చేసి వీలైనంత త్వరగా యూనిటీ మాల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తామని కలెక్టర్ తెలిపారు. రూ.172 కోట్లతో నిర్మిస్తున్న ఈ మాల్‌లో భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉత్పత్తి చేసిన విభిన్న శ్రేణి హస్తకళ ఉత్పత్తులు, ఇతర సాంస్కృతిక కళాఖండాలను ప్రోత్సహించడం, విక్రయించడం లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వివరించారు. ఒక జిల్లా, రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన హస్తకళలు, చేతి వృత్తులు, జీఐ ఇండెక్స్ ఉత్పత్తుల్ని దేశంలోని మిగిలిన రాష్ట్రాలకు పరిచయం చేస్తామన్నారు.


ఈ సమీక్షలో ఖాదీబోర్డు సీఈవో విజయరాఘవ నాయక్, హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ ఏడీ డా.పద్మ, డీఐసీ జీఎం గణపతి, ఏపీహెచ్‌డీసీ ఈడీ విశ్వ, డీహెచ్‌టీవో మురళీకృష్ణ, మధురవాడ తహసీల్దార్ రమణయ్య పాల్గొన్నారు. సమీక్ష అనంతరం ఇన్వెస్ట్ ఇండియా ప్రతినిధులు సోనియా దుహానా, ఆకాంక్షని కలెక్టర్ ఆత్మీయ సత్కారం నిర్వహించారు.

ఐఎన్‌హెచ్‌ఎస్ కల్యాణిలో అరుదైన శస్త్ర చికిత్స

సాక్షి, విశాఖపట్నం : భారత నౌకాదళానికి చెందిన ఆస్పత్రి ఐఎన్‌హెచ్‌ఎస్ కల్యాణిలో అరుదైన శస్త్ర చికిత్సని వైద్య బృందం విజయవంతంగా నిర్వహించింది. కల్యాణి హాస్పిటల్ ఆప్తమాలజీ విభాగం కంటి శస్త్ర చికిత్సలో అరుదైన కొల్లాజిన్ క్రాస్ లింకింగ్‌ని విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. రక్షణ విభాగానికి చెందిన ఒక ఉద్యోగి కంటి చూపు సమస్యతో ఆస్పత్రిలో చేరారు. పూర్తి స్థాయి పరీక్షలు నిర్వహించిన వైద్యులు వీలైనంత త్వరగా సీఎక్స్‌ఎల్ నిర్వహించకపోతే పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం ఉందని గుర్తించారు. వెంటనే అరుదైన శస్త్రచికిత్సని పూర్తి చేసి.. బాధితుడి కంటి చూపుని కాపాడినట్లు నౌకాదళ వర్గాలు వెల్లడించాయి.

ఐఎన్‌ఎస్ శక్తి, ఐఎన్‌ఎస్ కిల్తాన్‌ల సందర్శన

సింథియా: తూర్పు నావికా దళంలో నేవీ డేను పురస్కరించుకుని ఐఎన్‌ఎస్ శక్తి, ఐఎన్‌ఎస్ కిల్తాన్ నౌకలను 53 పాఠశాలలు నుంచి 280 మంది ఉపాధ్యాయులు, సుమారు 2,220 మంది విద్యార్థులు ఆదివారం సందర్శించారు. భారత నౌకాదళం శక్తి సామర్థ్యాలతో పాటు దేశ భద్రతలో నౌకాదళం పోషిస్తున్న పాత్రను నౌక సిబ్బంది వివరించారు.



రూ.1.9 కోట్లతో కాపు కల్యాణ మండపం

- పద్మనాభపురంలో శంకుస్థాపన చేసి వదిలేసిన టీడీపీ
- 'ఆడారి' కృషితో నిధుల మంజూరు
- డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్



విశాఖ విద్య: జీవీఎంసీ 92వ వార్డు పద్మనాభపురంలో కాపు కల్యాణ మండపం నిర్మాణానికి రూ.1,90,54,000 మంజూరైనట్టు డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలోని ఐదు వార్డుల(52, 89, 90, 91, 92) పరిధిలోని కాపు సామాజిక వర్గం కుటుంబాలకు సౌకర్యవంతంగా ఉండేలా గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌తో కూడిన అధునాతన కల్యాణ మండపం నిర్మిస్తామన్నారు. 2019 ఎన్నికల ముందు ఓట్ల కోసమని ప్రజానీకాన్ని ప్రలోభపెట్టేలా నాటి టీడీపీ ప్రభుత్వ హయాంలో కల్యాణ మండపం నిర్మాణానికి హడావిడిగా శంకుస్థాపన చేసి, అర్ధాంతరంగా వదిలేశారన్నారు. దీనిపై వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ ఆడారి ఆనంద్‌కుమార్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, కల్యాణ మండపం అందుబాటులోకి తీసుకొచ్చేలా జీవీఎంసీ ద్వారా నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేశారన్నారు. ఇందుకు ఆడారికి జీవీఎంసీ పరిధిలోని 24 మంది కాపు సామాజికవర్గ కార్పొరేటర్ల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌లో పెదిరెడ్ల ఘనత



బంగారు పతకంతో పెదిరెడ్ల కనకారావు

పీఎం పాలెం: మార్షల్ ఆర్ట్స్‌లో పీఎం పాలెం ఆర్‌హెచ్‌సీ కాలనీకి చెందిన పెదిరెడ్ల కనకారావు అరుదైన రికార్డు సొంతం చేసుకున్నాడు. స్విమ్మింగ్ పూల్‌లో ఏకదాటిగా 39.19 నిమిషాలలో 6101 పంచ్‌లు చేసి రికార్డు సృష్టించారు. గత నెల 30న తన ప్రదర్శన వీడియోను కలామ్ రికార్డ్స్‌కు పంపించారు. ఆ వీడియోను పరిశీలించిన సంస్థ ప్రతినిధులు కలాం వరల్డ్ రికార్డుగా ఆమోదించి శుక్రవారం ధ్రువ పత్రం జారీ చేశారు. గోల్డ్ మెడల్, రికార్డ్ ధ్రువపత్రం, జ్ఞాపికను ఆయనకు కొరియర్ ద్వారా పంపించారు.



సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Education

■ Join M.Com, MA English, MA Social work, PLNM Degree College. Opp: ANU. Ladies with 60% / Above 80% get Free Discount. 9177408565 / 9642656449 [G-781723]

ADMISSIONS

■ Spot Adm: B.Com, B.A, B.B.A PLNM Degree College. Opp: Acharya Nagarjuna University Ladies with 60%/Above 80% Get Free Discount. 9177408565 / 9642656449 [G-781724]

HOME TUITIONS

■ S.S.Home Tuitions LKG-PG, SSC / CBSE / ICSE, INTER (IIT/ NEET / EAMCET, +1, +2), Dip & B.Tech (All Bran) Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 5006]

Real Estate

■ గుంటూరు జిల్లా గోరంట్ల, పెద్దకాకాని, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, కాజా, మంగళగిరి, నంబూరు ఏరియాలో ఆ.కో. డైరెక్ట్ పార్టీ.. 9032113388 [G-1154]

BUILDING & CONSTRUCTIONS

■ మీకున్న స్థలంలో ఇల్లు కట్టించి ఇవ్వబడును. మంచి సీల్డ్ బోర్‌వెల్ నుంచి సీలింగ్, ఫుట్టీ అన్నింటితో కలిపి డోర్ లాక్ చేసి ఇవ్వబడును. మెటీరియల్ కాంట్రాక్ట్, డవలప్‌మెంట్స్ కూడా చేయబడును. ఫోన్ : 97055 85003 [V- 5945]

FLAT FOR SALE

■ భీమిలి సముద్రతీరానికి 600 mtrs దూరంలో 150 అడుగుల ఎత్తులో Dy Prime Properties వారి RERA Approved 230 Flats Gated Community Apartments (Sea View From 1st Floor) Bookings జరుగుచున్నవి. Respected Parties Please Contact : D.శ్రీనివాస్. Cont : 93921 86499, 93921 86539 [V-2208]

■ 2&3 BHK Ready to occupy & under construction Flats available Nr. Rajiv Nagar, Kurmannapalem, 1 KM from Aganampudi Toll Gate. Ph : 98497 69709, 93914 25577 [V- 5944]

■ New 3 BHK Flats 1500 Sft East / West Facing for Sale in Madhavadhara VUDA Colony Behind VUDA East Park. Cont : 95027 82788 [V-2209]

■ 2 BHK Flats for Sale 1185 Sft, East & West Facing Under Construction at SABBAVARAM. Cont : 77998 56857, 89788 85414 [V-2171]

■ 3BHK 1795 St. Flat for sale W/F 8th floor, 806 with interior, 2 Car Parks in Lansum Greens Madhavadhara. Cont : 75697 97817, 98664 44676 [V- 11144]

■ Gajuwaka Police Station Backside L.V.Nagar 1050 Sft (2BHK) 1200 Sft (3BHK) Flats For Sale. Ready to Occupy. Cont : 70931 66570 [V- 2732]

■ 28 లక్షలకే వైజాగ్‌లో మెగా గేటెడ్‌లో 162 సౌకర్యాలతో 2 BHK Flats కలవు. 15 వేలు రెంట్, లోన్ గ్యారెంటీ. ఫోన్ : 80741 08774 [V- 5942]

FLATS FOR SALE

2 BHK Deluxe Flats for Sale, Only West Facing ♦No GST, ♦READY TO OCCUPY P.M.Palem Last Bus Stop, Near Sai Baba Temple. ✆93933 89389

FLATS FOR SALE

Gated Community, 2 BHK, 1225 Sft. & 1110 Sft., NEW FLATS, Vaisakhi Skyline, Yandada, Vizag with ATTRACTIVE PRICE ✆ 8184815118 8520957200



■ 1000 Sft New 2 BHK Flat For Sale at MVP Sector -9, S/F, C/Park, No GST, Include All Price 60 Lacs. Ph : 93464 66648, 82476 62687 [V- 2145]

■ పెందుర్తి ప్రశాంతినగర్‌లో 3 ఫ్లోర్స్ బిల్డింగ్, ఈస్ట్ ఫ్లోర్ 1650 Sft. N/W కార్నర్, 3B/R, పుట్టీ, ఫాల్‌సీలింగ్, లిఫ్ట్, కార్ పార్కింగ్, సూపర్‌క్వాలిటీ. ఫోన్ : 98857 57485, 99593 55882 [V- 2762]

■ 2nd Floor East Facing, 3rd Floor West Facing VUDA Flats for Sale. 920 Sft. 2 BHK. Lift. Car Parking, Vadlapudi, Thirumala Nagar, Road No. 9. Ph : 98492 42211, 96669 24848 [V- 2761]

■ 5 BHK 3000 Sft Dlx Flat for sale at Hotel Daspalla Executive court Ramnagar with Car parking. Cont : 98491 14699 [V- 11058]

■ 1835 Sft. 3 B/R, 3rd Floor, New Construction, East Facing, UDS 53.4 Near Madava Swami Kalyanamandapam, Madhavadhara, Rate @ 6,500/-per Sft. Ph : 99491 07800 [V- 11195]

■ 3 BHK New Flat, 1320 Sft, S/F. 1st floor, Lift, Car Parking, Generator, Municipal & Bore Water, Children park, etc.,. at. AMG Hospital Back, Opp : MRO Office Road, Seethammadhara Area, Vizag. Ph : 96037 22277 [V- 1585]

■ New 3 B/R 1600 Sft. North facing, Lift, Carparking, @ Lawsons Bay Colony, Vizag. Ph :99492 92699 [V- 5045]

■ 1050 Sft., 2 BHK Luxury Flat E/F Anagha Residency, F/No : 501, 5th Floor, Ready to Occupy Opp : Bhashyam Public School, Ravi Nagar, Naiduthota. Ph : 94901 49100 [V- 797331]

■ 2 BHK (GF) 55 Sqyds Share 625 Sft. Flat S/F 40 Feet Road Near Govt. Hospital and Purushottapuram Bus Stop. 32 Lakshs. Ph : 98486 51816 [V-797426]

■ 3BHK 1800 Sft. N/E/F Floor one Flat near Saradhapeetam, Chinnamushidiwada. Loan available. Ph : 93987 12347, 80995 26669 [V- 2716]

■ 2 BHK 1050 Sft. North and South Facing For sale at Chandram Palem Near Max Show Room Occupation by November 2023 Madhurawada. Ph : 88853 55988 [V- 11163]

■ 1 BHK Ground Floor 700 Sft East Facing. Old Flat For Sale @ Teacher's Layout, Sujatha Nagar with Car Parking & Lift. Ph : 99666 12004 [V-5936]

LEASE OR RENT

Commercial, P.M.Palem N/F 80' Rd. Ground & 1st Floor 1600 Sq. Ft. Each for Office, Bank, Hospital, Franchise, Institute 94419 01707

■ లంకెలపాలెం, RK లేఅవుట్, 2BR, 925 sft, వాస్తు, శాంతి టాలెంట్ స్కూల్ దగ్గర, ఈ నెల ఆఫర్ GST మినహాయింపు, కార్‌పార్కింగ్, లిఫ్ట్, HDFC లోన్స్. 9396558800, 9246628802 [G-7658]

■ 1065 SFT, 1125 SFT 2BHK P.M PELAM LAST BUS STOP 1495 SFT GAYATRI COLLEGE BACK GATE. 9440129192, 9908718999. [C-776977]

■ "0" Kms from SEZ Financial Dist, Gachibowli, Hyd. Luxury Gated Apartments, 2 / 3 / 4 BHK Flats for Sale. Near Google, Amazon etc., Ph : 9849025003. [HA-11785]

FLAT FOR RENT

■ 3 BHK - Fully Furnished, W/F, 1540 Sft, 1/8 Floors, Direct Car drop at Door Facility. beside Gayatri Medical College, Kommadi. Cell: 88612 28986 [V- 776859]

HOUSE FOR SALE

■ Independent House, 770 Sft, 2 Bedded, 14yrs old, 154 Sq.yds, Kasimkota Mandalam. Anakapalli Dist, 1km from Highway. 35 Lakhs. Ph : 93932 66016 [V-2167]

■ 2BHK Semi Furnished 3 Storied House North Face D.No.2-15-27, Sector-9, MVP Colony, Vizag. Contact : 96523 99929, 98491 25474 [V- 11734]

■ Group House for Sale Individual 2nd Floor E/F 1200 Sft. Rythubazar Backside, Gopalapatnam. Ph : 91829 38301, 79786 90116 [V- 797428]

■ 30x30 = 900 Sft. S/F, (2 Floors Building) Door No. 31-3-17, Kummari Street, Allipuram, No Broker's, Direct Parties only, Contact : 94414 65409 [V- 797417]

INDIVIDUAL HOUSE FOR SALE

■ 123 Sq.yards వెడల్పు 21.6 అ॥ పొడవు 51.3 అ॥ N/F 40 ఫీట్ రోడ్డు ఫేసింగ్‌లో అమ్మకం కలదు. డాబాగార్డెన్స్, నారాయణ స్ట్రీట్, beside రావు అటో Mobiles. కమర్షియల్ ఏరియా. ఫోన్ : 99637 69552, 83417 72719 [V-797333]

వ్యవసాయ భూమి అమ్మకం

■ అనకాపల్లి లక్ష్మీదేవిపేట, వ్యవసాయ పరిశోధన క్షేత్రమునకు ఆనుకొని 80 సెంట్లు పంట పొలం అమ్మకానికి కలదు. ఫోన్ : 70366 58778, 87926 34454 [V- 791072]

LAND FOR SALE

■ విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 20 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V- 1866]

PLOT FOR SALE

■ దసరా కానుక : ఆనందపురంలో VMRDA & RERA అప్రూవ్డ్, బ్యాంక్‌లోన్‌తో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు Plots కలవు. ప్లాటు కొనుగోలుపై 5 గ్రా॥ గోల్డ్ కాయిన్ ఫ్రీ. ఫోన్: 72077 44599 [V- 2873]

■ దసరా బంపర్ ఆఫర్ : ఆనందపురం ఫ్లవర్ మార్కెట్ రోడ్, హైవేకి 5 కి.మీ.లో VUDA / VMRDA గేటెడ్ కమ్యూనిటీ లే అవుట్ (MLA టౌన్ షిప్) నందు Plot కొనుగోలు చేసి 15 రోజుల్లో రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి రూ.1 లక్ష విలువైన కానుక. సంప్ర :73308 11149 [V- 2867]



PLOT FOR SALE

Sujathanagar, Subadra gardens **248 sq.yds PLOT** with shed, Dr.No. 4-130/3/2, East : 28, South : 78.6, West : 27.6, North : 82.4 South 33 ft. Road, West 40 ft. Road contact: 9848482728, 9346826838

PLOT FOR SALE

Sujathanagar, C1 Zone, near Satya Sai Baba Temple **155 sq.yds (28x50)** [G+2 Plan approved PLOT] South facing, 20 ft. Road 9848482728, 9346826838

■ మధురవాడ ఏరియా బక్కన్నపాలెం విశాలంగుల ITI ప్రక్కన B.N.Reddy Layoutలో, VUDA Approved 130, 167, 233, 267, 311, చ॥గల E/W/S Facing Plots అమ్మకమునకు కలవు. ఫోన్ : 98481 82512, 96401 23102 [V-2181]

■ కొత్తవలస హైస్కూలు దగ్గరలో 30 అ॥ తారురోడ్డు, కాలువలు, కరెంట్ పార్క్, మొక్కలతో జనవాసాల మధ్య లే అవుట్‌లో ప్రభుత్వ రేట్లకే ఇండ్ల స్థలాలు కలవు. సంప్ర : 85001 90854 [V-1763]

■ మధురవాడ, మారికవలస, తగరపువలస, హైవేకి ప్రక్కన గజం 25 వేలకే. 120 గజాల శ్రీ గంధం ఫాం ల్యాండ్ 3.5 లక్షలకే. గజం 2 వేలకే ఇండ్ల స్థలాలు. ఫోన్ : 63001 72408 [V- 2207]

■ Plot for Sale Near Bhogapuram, Akkivaram Junction Plot Number E-182 166 Sq.yards Kohinoor Gateway Executive VUDA Approved Layout Developed by Building Blocks Company Bantupally Village. Ph : 77020 01857, 77299 33106 [V-2193]

■ విశాఖలో పరవాడ దగ్గర ఉడా అప్రూవ్డ్ లే అవుట్‌లో 40 ft BT రోడ్డు, డ్రైనేజీ, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 287, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ॥గ॥ రూ. 5800/- లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V- 1867]

■ 2 లక్షల 99వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి మరియు 4 లక్షల 40 వేలకే గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు @ కొత్తవలస. ఫోన్ : 88852 87788 [V- 797358]

■ అత్యంత లాభాల ఫాం లాండ్ స్థలాన్ని 5 లక్షల్లో స్పాట్ రిజిస్ట్రేషన్ చేయించుకొని, స్థలం మరియు దాని ఫలసాయం విలువ కాకుండా, అదనంగా 9 లాభాలతో 50 లక్షల ఫలితాన్ని పొందుటకు. సంప్ర : 94925 24807 [V- 797360]

■ Dasara Offer, Farm Lands Layouts Launchign in Vizag, Anakapalli, Thattabanda Offer Sqy Flat Rs. 2000, 3000. Reddy - 81370 86677 [V- 11170]

PLOT FOR SALE

Raghu Engineering College, Opp. VMRDA Layout, 167 Sq.yds, E/F Plot for sale (Direct Parties only) 99666 49432

విజయనగరం, విశాఖపట్నం జిల్లాలో ఎకరాలలో కావల్సినవారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ దగ్గరలో గంట్యాడ శ్రీ శాంతి ... 40 అడుగుల రోడ్డుకు ఆనుకొని 2 ఎకరాలు, 3 ఎకరాలు మరియు శ్రీశాంతి లే-అవుట్‌లో 875 గజాలు కావల్సిన వారు సంప్రదించగలరు. సెల్: 9440122503

■ దసరా ఆఫర్ : GVMC 77వ వార్డులో 6 లక్షలకే 111 గజాలు, 150 ప్లాట్స్ కలవు. దగ్గరలో ఇల్లులు, బస్సులు అన్ని సౌకర్యాలు కలవు. Reg. ఫ్రీ, EMI కలదు. ఫోన్ : 73864 14017 [V- 794493]

■ దువ్వాడ రైల్వే స్టేషన్‌కి అతి దగ్గరలో జగ్గరాజు పేట, గొల్లలపాలెం, పైడివాడ ము॥గు చోట్ల లేండ్ కన్వర్షన్, CC రోడ్స్, కాంపౌండ్ వాల్స్‌తో 130, 150, 200 చ॥గ॥లు ఇండ్ల స్థలములు కలవు. ఫోన్: 99083 69287, 99489 93224 [V-11150]

■ పెందుర్తి దగ్గర్లో తక్షణమే ఇల్లు కట్టుకొనే వీలుగా ఇండ్లను ఆనుకొని బస్ ఫెసిలిటీతో, ఉడా డవలప్‌మెంట్స్‌తో ఇంటి స్థలం చ॥గ॥ 6,500/-లకే. ఫోన్ : 73964 46819 [V- 2573]

■ Commercial 77 Sqyd. Rly. Station Rd, 80 Sqyd. Dondaparthi Main Rd, 435 Sqyd, Madhurawada Main Rd, 225 Sqyd, Residential, Madhurawada Area for sale. Ph : 91543 50444 [V- 5943]

SITE FOR SALE

■ మద్దిలపాలెం గవరవీధిలో 138 చ॥గ॥ స్థలం అమ్మకంనకు కలదు. Bikes మాత్రమే వేళ్తాయి. No way to Cars. Ph : 93920 57390, 74168 07029 [V-797312]

■ వైజాగ్ ఆనందపురం గండిగుండము నుండి కొత్తవలస వెళ్ళు మార్గంలో భీమేంద్ర దొరపాలెం Salient Valley మొత్తం 186 సెంట్లు స్థలము, 3 బిట్స్ Plot No.8, 9, 10. 30 Feet Road. Ph : 96764 17996 [V-797364]

■ 309 Sq.Yds Site VUDA Approved at Kommadhi For Sale. Please Contact : 92480 23007, 83744 60334 [V-2872]

SHOP FOR SALE

■ జగదాంబ జంక్షన్ నుండి సెంట్ ఆంథోని చర్చికి వెళ్ళే రోడ్డులో గ్రౌండ్ & సెల్లార్ నందు మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న "VAJ KOKILA MATCHINGS" (చీరాల వారి క్లాత్ షాప్) అమ్మకంనకు కలదు. సంప్ర : 98660 39416, 81427 37848 [V-797338]

TO - LET

■ 2 BHK with Furniture for 2 Person / Small Family for Rent @ 12k, East Facing, 2nd Floor @ Marripalem, 104 Area. Cont : 99665 11177 [V- 2575]

TO-LET COMMERCIAL

■ 3800 Sft. 2 Storied Building for Rent. Suitable for Banks / Offices / any Corporate Office at Madhilapuri Colony, Madhurawada. Ph : 98491 14699 [V- 11194]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

CHANGE OF NAME

I KUSUMLATA AGARWAL, W/o Shri Lakshmi Chand Garg, shall henceforth be known as KUSUMLATA GARG, vide affidavit sworn before Metropolitan Magistrate at Visakhapatnam on 13-10-2023

CHANGE OF NAME

I, KAKARA SREEDEVI, W/o Kakara Anand Lakshman Kumar D.No.14-20-1, Ramajogipeta, Maharanipeta, Visakhapatnam, 530002 have changed my name from KAKARA SREEDEVI (Old name) to KAKARA SRIDEVI (New name), hence after all my documents and correspondence will continue with my new name KAKARA SRIDEVI

LOST OF DOCUMENT

Lost Sale Deed No. 2991 / 2010 Survey No. 53/3A (Khata No. 95), 54/5A, 54/5B, 54/5C (Katha No. 145) Village : Ravurupadu Panchayat : Thallapudi Mandal, Kovvuru, West Godavari. Cont : 95538 51888

Services

BUSINESS OFFER

■ మీకు తెలిసిన వంట నైపుణ్యంతో మీ ఇంట్లోనే షీరో హోమ్ ఫుడ్ కిచెన్ ని ప్రారంభించి ప్రతినెలా స్థిరమైన ఆదాయాన్ని పొందండి. ఉచిత సెమినార్‌లో పాల్గొనేందుకై. Ph: 6309527444 [H-193257]

■ Online Work from Home. Earn Supplemental Income. Looking for Young & Dynamic People. Training provided. Contact: 90100 96394 [B-2220]

■ My City కంపెనీ ద్వారా వ్యాపార అవకాశం. మోర్, బిగ్ బాస్కెట్‌లలో నిత్యవసర వస్తువులు కొనండి కొనిపించండి. ప్రతిరోజు ఆదాయం పొందండి. మహిళలకు అవకాశం. 9573935109 [G-1158]

BUSINESS

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. Ph: 9310515624, 8800496710 [HA-41395]

CAR FOR RENT

■ న్యూకార్ అద్దెకు ఇవ్వబడును. Citroen C3 2022 own plate car for rent - Tagarapuvalasa. ఫోన్ : 90309 96402 [V- 797340]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11135]

INDUSTRY FOR SALE

■ Steel Melting Industry is in Good running condition for sale. Please Contact : 98491 17086 [V- 5946]

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి

మురళీనగర్, మాధవధార	90101 33346
NAD, కంచరపాలెం	90108 10033
గోపాలపట్నం, పెందుర్తి	70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్	90100 55116
డాబాగార్డెన్స్, జగదాంబ MVP కోలనీ, మద్దిలపాలెం	90101 96663
గాజువాక	97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా నాలుగు లైన్లు రూ.475/- అదనపు లైను రూ.100/- + 5% జి.ఎస్.టి. అదనం

OLD AGE HOME

■ వృద్ధులకు మంచాన ఉన్నవారికి ఆహ్లాదకర వాతావరణంలో 8 వేలకే షేరింగ్ రూమ్ డాక్టర్లు, నర్స్ 24 గం॥ మీ ఇంటి వద్దకే సేవలు. @ పంజాబ్ హోటల్ జం॥ హైవే ప్రక్కన. ఫోన్ : 63046 41223 [V- 664]

SEWING MACHINE

■ సింగర్, మెరిట్, ఉషా జానోమ్, షీలా మొదలైన అన్ని రకముల కుట్టుమిషన్లు మీ ఇంటి వద్దనే సర్వీస్ చేయబడును. ఫ్యాషన్ మేకర్ డెమో చెప్పబడును. శ్రీ సంపత్ వినాయక. ఫోన్ : 97019 48532 [V- 11166]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-2199]

■ నాయుడు GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 93838 [V-2197]

Wanted

■ ప్రముఖుల ఇళ్ళ వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. జీతం: 14-20K, వసతి + భోజనం, VJA. ✆ 91608 35559, 78158 35561 [B-447]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 7207776136. [M-1221769]

■ ఉత్తరాంధ్ర ప్రజాపార్టీకి మీడియా సలహాదారు కావలెను. బయోడాటాను uttarandhraparty@gmail.com కి పంపండి. ఫోన్ : 94940 46905 [V- 11736]

■ సాయి మొబైల్ సెంటర్ సెల్ పాయింట్‌లో పనిచేయుటకు యువతీ, యువకులు కావలెను. జీతం : 15,000/- డాబాగార్డెన్స్, విశాఖపట్నం. ఫోన్ : 98483 80275, 80744 47933 [V- 797339]

■ పెట్టుబడి, చదువు, వయసు అనుభవంతో నిమిత్తం లేకుండా స్త్రీ/పు పార్ట్ / ఫుల్ వర్క్ చేస్తూ ప్రతినెల 30 వేలుతో పాటు నెల్లో మీరు కోరిన బైక్ ఇన్సెంటీవ్స్ లక్షకు పైగా. సంప్ర : 94925 24807 [V- 797372]

■ వైజాగ్‌లో ప్రముఖ కాలేజీ నందు పనిచేయుటకు Female Warden (1) English Faculty (1), Maths JL (1), Marketing (PRO), Aaya (1), Driver (gajuwaka Area) (1) కావలెను. ఫోన్ : 73966 53357 [V- 11196]

■ Wanted Field Sales Executives. Salary : 17,000/- to 21,000 + Incentives. Education : Inter / Degree. Job Locations - Vizag, Anakapalli, Narsipatnam. Call : 83280 98505, 85220 07533 [V- 11197]

■ సుజాతనగర్ Club 10 Chicken రెస్టారెంట్‌లో వర్క్ చేయుటకు న్యూడిల్స్, పుల్కా, మంచూరియా చేయుటకు చెఫ్ కావలెను. సంప్ర : 63005 48438 [V- 797432]

■ సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్, హెల్పర్లు కావలెను. RSR, జగదాంబ థియేటర్ నుంచి జిల్లా కోర్టు రోడ్డులో, విమల్ షోరూమ్ పై, 3rd ఫ్లోర్, వైజాగ్. ఫోన్: 87904 11889, 73065 82829 [V-1226]

■ Wanted Telecaller's Salary - 9k & Office Assistant 10k For IFB Franchaise. System Knowledge Must, Location MVP. Ph : 97019 98628, 89787 81529 [V-797430]

■ విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ / బెల్‌బాయ్స్ / వెయిటర్స్ & హౌస్ కీపింగ్ (F) కావలెను. సంప్ర : 92462 34599 [V- 2759]

■ ఉద్యోగ అవకాశం : జీవితంలో స్థిరపడాలంటే అధిక ఆదాయం పొందడానికి, మా సంస్థలో పనిచేయుటకు సిబ్బంది కావలెను. సూపరింటెండెంట్స్ - 5 No's, అసిస్టెంట్ సూపరింటెండెంట్స్ 10 No's, అర్హత: ప్రైవేటు, పబ్లిక్, ఇన్సూరెన్స్, మార్కెటింగ్ రంగంలో అనుభవం గలవారు, వయసు : 35 పైబడి. జీతం + ఇన్సెంటివ్స్. ఇంటర్వ్యూలో నిర్ణయిస్తాం. ఇంటర్వ్యూలు ఈరోజు, రేపు జరుగును. ఫోన్ : 99854 61280, 73311 11287 [V- 656]

■ Wanted Field Executives (Male / Female) Married, age : 40 & below Qlf : Inter Pass / Fail, (Two Wheeler Driving Compulsory). & Wanted Office Assistant Male / Female, Married Age : 35 & below, Qlf : any Degree (Note : Back Ground E.M. Compulsory), @ Wipro Junction. Ph : 81062 34196 [V- 36456]

■ ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేసుకుంటూ మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం . 040-41892546 [G-7871]

■ రిటైర్డ్, వి.ఆర్.ఎస్, సీనియర్ సిటిజన్స్ డిఫెన్స్ (R), హౌస్‌వైఫ్స్ (45Y), ఫ్రీలాన్సర్స్ జాబ్, బ్యాంకింగ్ రంగంలో (VSP), వారంలో ఒక రోజు హాజరు మిగతా రోజులు ఇంటివద్దనే, కనీస విద్యార్హత : 10th పాస్, ఫిక్స్‌డ్ శాలరీ PF, ESI, ఇన్సెంటివ్స్, ఇంటర్నేషనల్ టూర్స్. Cell: 8886339797, 9949720870 [S-1191170]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (tower-ac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోర్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1206681]

■ SL హోం కేర్ వైజాగ్ & Hydఇండ్లలో ముసలి వాళ్ళను,మంచాన ఉన్నరోగుల దగ్గర24గం.ఉండి పనిచేయుటకు నర్సులు,కేర్‌టేకర్లు(స్త్రీ/పు)కావలెను.ఫ్రీ భోజనం+వసతి+జీతం. 8125817240. [T-1959]

■ రామకృష్ణ హోంకేర్ సర్వీస్: VJA, HYD శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులసేవకు వంట/ఇంటిపని, బేబీకేర్ వర్కర్స్ కావలెను. జీ. 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు ✆ 8639756217, 8639756214 [B-1068135]

■ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: 10th/ ఇంటర్. జీతం: 14,000 +PF+ESI+TA + DA. @ మిడ్‌వెస్ట్ గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్, AP, TS. సంప్ర: Ph: 8121006637 [HA-722]

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. స్త్రీవసతి + భోజనం. జీ: 16k. Ph: 9640648899/ 9640528899 [HA-711]

■ Wanted Female Telecallers and Male Marketing Vice Principals, Marketing Executives and Batch incharges. Salary negotiable. Age Limit 20 to 50 years Qualification Any Degree. Working Location Master Minds College. Vizag. Contact: 80085 56073, 80085 57071 [G-4738]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.